శ్రీ లక్ష్మి నీ మహిమలు గౌరమ్మ చిత్రమై తోచునమ్మ గౌరమ్మ చిత్రమై తోచునమ్మా|| శ్రీ లక్ష్మి||

భారతీ సతి వైయ్యు బ్రహ్మకిల్లాలివై పార్వతి దేవి వై పరమేసురాణివై ఓఒ ||2||
వరద శ్రీ లక్ష్మి వైయ్యు గౌరమ్మ భార్యవైతివి హరి కీ నీ ||శ్రీ లక్ష్మి||

ఎన్నెన్నో రూపముల ఏడేడు లోకముల వున్న జనులకు కోర్కెలన్నీ సమకూర్చుచు||2||
కన్న తల్లీ వైతివీ గౌరమ్మ కామధేనువైతివీ ||శ్రీ లక్ష్మి||

బంగారు పువ్వులు ..బతుకమ్మలని పేర్చి మంగళంబని నిన్ను మధ్యన నిల్పియు ఓఒ||2|||
రంగు గుమ్మడి పువ్వులూ గౌరమ్మ రాశి గా నర్చింతురు ||శ్రీ లక్ష్మి||

నూటొక్క పువ్వుల కోటి నోములు నోమి నీకు గా కాన్కలు ఆట పాtaలతో||2||
మాటికి నిను మెప్పుగా గౌరమ్మ మంగళంబులు పాడగా ... ||శ్రీ లక్ష్మి||

www.telugulyrics.org